సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
డిజిటల్
శుక్రవారం, మే 24, 2024



## అంబానీల అతిథులకు
# కరీంనగర్ కానుకలు



తెలంగాణ ప్రభ, కరీంనగర్ : ప్రపంచ దేశాల ప్రజలను ఆకట్టుకున్న కరీంనగర్ ఫిలిగ్రీ కళా నైపుణ్యం మరోసారి తన వైభవాన్ని చాటుకుంటోంది. ఆర్థిక కుబేరుడు ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్–రాధిక వివాహ వేడుకలు భారీస్థాయిలో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ వేడుకలకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖుల తోపాటు బాలీవుడ్‌లోని పెద్దస్టార్స్ కూడా హాజరు కానున్నారు. ఈ పెళ్లికి హాజరయ్యే వీవీఐపీలకు విలువైన బహుమతులను ఇచ్చేందుకు అంబానీ కుటుంబం నిర్ణయించింది. వాటిలో కరీంనగర్ వెండి ఫిలిగ్రీ కూడా ఉన్నాయి. ఈ విలువైన ఫిలిగ్రీ గిఫ్ట్స్ డెలివరీ కోసం దాదాపు 400 రకాల వస్తువుల ఆర్డర్స్ వచ్చినట్లు కరీంనగర్ హ్యాండీక్రాఫ్ట్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అర్రోజు అశోక్ తెలిపారు. ఇందులో నగల పెట్టెలు, పర్సులు, ట్రేలు, పండ్ల గిన్నెలు, ఇతరత్రా వస్తువులు ఉన్నట్లు వెల్లడించారు. అంబానీ తీసుకున్న ఈ నిర్ణయం 400 సంవత్సరాల నాటి పురాతన కళకు ప్రోత్సాహకంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ పురాతన హస్తకళకు 2007లో జీఐ ట్యాగ్ లభించింది. స్వచ్ఛమైన వెండిని కరిగించి.. అవసరమైన ఆకారాల్లో వస్తువులు తయారు చేయడం, తీగలు అల్లడం ఈ కళ విశేషం.

- చిన్నచిన్న పొరపాట్ల సహజమే
- ఇప్పటికి 39.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- కొంతమంది మిల్లర్ల వద్ద కోట్లాది రూపాయలు పెండింగ్
- అందుకే వారికి ధాన్యం ఇవ్వలేదు
- కొనుగోళ్లపై అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు

పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్

3 లో..




# సజావుగా ధాన్యం కొనుగోళ్లు

4 లో..

# బంగినపల్లి ఆరోగ్య ప్రదాయిని



సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయగలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342



ధ్యానాన్ని ఒక పనిగా చేయడం కాదని.. ప్రతి పనిని ధ్యానంగా చేయడాన్ని పాటించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. బుద్ధ పూర్ణిమ పురస్కరించుకుని ఆయన సికింద్రాబాద్‌లోని మహాబోధి బుద్ధ విహార్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "నేను పని చేసేటప్పుడు ధ్యానంగా ఉంటా. సమాజంలో అశాంతి, అసూయలను అధిగమించాల్సిన బాధ్యత అందరిది. మంచి సందేశం, ఆలోచనను పెంపొందించుకోవాలి. సమాజానికి మేలు చేయాలన్న తలంపును ఇతరులకు పంచాలి. గౌతమ బుద్ధుడి సందేశం అందరికీ అవసరం. మహాబోధి బుద్ధ విహార్‌కు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. ధ్యాన మందిరం కోసం నిధులు కేటాయిస్తాం. ప్రతిపాదనలు పంపితే ఎన్నికల కోడ్ ముగిశాక నిధులు మంజూరు చేస్తాం" అని అన్నారు.

- తెలంగాణ ప్రభ, హైదరాబాద్

# గౌతమ బుద్ధుడి సందేశం అందరికీ అవసరం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



## బుద్ధ పౌర్ణమి వేడుకలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని సాయిరామ దేవాలయంలో గురువారం వైశాఖ పౌర్ణమి (బుద్ధ పౌర్ణమి) సందర్భంగా కాకడ హారతి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనల అనంతరం తీర్థప్రసాద వితరణ, అన్నదానం చేశారు. కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాలు, పలు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.



## బుద్ధుడి జయంతి ఉత్సవాలు

**తెలంగాణ ప్రభ, (కోటగిరి) :** పోతంగల్ మండలం లోని కొడిచర్ల , కోటగిరి మండలం లోని కొత్తపల్లి గ్రామంలో గౌతమబుద్ధుని జయంతి పురస్కరించుకొని బుద్ధ మందిరం వద్ద పంచశీల జెండా గౌతమ బుద్ధిని కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పంచశీల జెండాను ఆవిష్కరించారు. గౌతమ బుద్ధుని చిత్రపటానికి మాజీ సర్పంచ్ పుష్పలత భీమయ్య, అంబేద్కర్ సంఘ సభ్యులు గంగారం యాదవరావు, హనుమంతు, శెట్టయ్య, బీమయ్య, రాము, ప్రకాష్, సంజు, గ్రామస్తులు నివాళులర్పించారు.





## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు

### సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన అశ్విని హస్పటిల్ యాజమాన్యం, డాక్టర్లు సత్యనారాయణ, అభినవ్‌ను ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని,గ్రామాల్లో సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో మిగితా గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఆయన చెప్పారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

## వందల ఎకరాల్లో గడ్డి దగ్ధం

**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** ఒక్కసారిగా ఎల్లారెడ్డిపేటలో కరెంట్ తీగల నుంచి నిప్పు రవ్వలు ఎగసిపడగా వందల ఎకరాల్లో కోసిన వరి పంట గడ్డి కాలిపోయింది. ఎల్లారెడ్డి పేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కిషన్‌దాస్‌పేటలో గల నూకల శ్రీనివాస్‌యాదవ్‌కు చెందిన పంట పొలంలో వైర్లు చేతికందే ఎత్తులో ఉన్నాయి. వీటిని సరి చేయాలని కోరుతూ సదరు రైతు శ్రీనివాస్‌యాదవ్ సెస్ అధికారులను పలుమార్లు కోరారు. వైర్లను సరి చేయాలని కోరుతూ సెస్ అధికారులకు డబ్బులు కూడా చెల్లించారు. డబ్బులు చెల్లించి 20 రోజులు కావస్తున్న విద్యుత్ వైర్లను సరి చేయలేదన్నారు. దీంతో విద్యుత్ వైర్ల నుంచి నిప్పు రవ్వలు కింద పడగా ఒక్కసారిగా మంటలు చెలరేగి వందల ఎకరాల్లో వరి గడ్డి మొత్తం కాలిపోయింది. ఇప్పటికైనా సెస్ అధికారులు స్పందించి తన పొలంలో ఉన్న వైర్లను సరిచేయాలని కోరారు. లేనిపక్షంలో సెస్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగుతామని నూకల శ్రీనివాస్‌యాదవ్, రైతులు హెచ్చరించారు.



## క్రీడాకారులకు పండ్లు పంపిణీ

**తెలంగాణ ప్రభ, (ఇల్లంతకుంట) :** ఇల్లంతకుంట మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ వారు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరన్ని సందర్శించి క్రిడాకారులకు పండ్లను అందజేసిన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా క్రికెట్, కబడ్డీ లాంటి ఆటలు నేర్పిస్తున్న స్పోర్ట్స్ క్లబ్ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రోజు సంతోష్, నిర్వహకులు శివరాం, కీసరి బాబు, మామిడి శ్రీను,మోజెష్, జనార్ధన్, వెంకటే ష్, నవీన్, నిఖిల్, ముకేశ్ పాల్గొన్నారు.



# సజావుగా ధాన్యం కొనుగోళ్లు

**పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్**

- చిన్నచిన్న పొరపాట్ల సహజమే
- ఇప్పటి వరకు 39.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- కొంతమంది మిల్లర్ల వద్ద కోట్లాది రూపాయలు పెండింగ్
- అందుకే వారికి ధాన్యం ఇవ్వలేదు
- కొనుగోళ్లపై అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు




**నా తెలంగాణ, హైదరాబాద్ :** రాష్ట్రంలో ధాన్యం సేకరణ సజావుగా సాగుతుందని పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ చెప్పారు. ప్రతి రోజు జిల్లాల వారీగా అన్ని గ్రామాల్లో ధాన్యం సేకరణపై తాము సమీక్షిస్తున్నామని ఆయన తెలిపారు. పెద్ద మొత్తంలో ధాన్యం కొనుగోలు జరుగుతున్న సందర్భంగాలో అక్కడక్కడ చిన్నచిన్న పొరపాట్లు జరగడం సహజమన్నారు. గురువారం హైదరాబాద్ ఎర్రమంజిల్ పౌర సరఫరాల భవన్‌లో మీడియాతో డీఎస్ చౌహాన్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు దాదాపు పూర్తి కావొస్తోందన్నారు. ధాన్యం కొన్న తర్వాత రైతులకు డబ్బులు పడ్డాయా? లేదా? అనేది ప్రతీ సెంటర్ నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నామని చెప్పారు.

**ఇప్పటి వరకు 39.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు**

రాష్ట్రంలోని 7,172 సెంటర్‌లలో 39.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. తెలంగాణ బియ్యానికి మంచి బ్రాండ్ ఉందని, ఈ నేపథ్యంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ధాన్యం తరుగు అనేది అవాస్తమని చౌహాన్ చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద క్లీనింగ్ మిషన్లు పెట్టామన్నారు. క్లీనింగ్ ఉన్న ధాన్యంలో ఒక్క కిలో కూడా కటింగ్ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం క్లీన్‌గా ఉండాలని ఆదేశాలు ఉన్నాయన్నారు. బకాయిలు ఉన్న మిల్లర్లకు ధాన్యం ఇవ్వలేదన్నారు. కొంతమంది మిల్లర్ల వద్ద కోట్లాది రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన చెప్పారు. అందుకే వాళ్లకు ధాన్యం ఇవ్వలేదని స్పష్టం చేశారు.



## ఘనంగా వైశాఖ పౌర్ణమి పూజలు

**తెలంగాణ ప్రభ, (ఎల్లారెడ్డిపేట) :** మండల కేంద్రంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో వైశాఖ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు కన్నుల పండుగగా జరిగాయి. గ్రామ పురోహితులు రాచర్ల దయానంద్‌శర్మ ఆధ్వర్యంలో బొందుగుల మార్కండేయగుప్తా దంపతులు శ్రీఆంజనేయ స్వామికి అభిషేకం, అర్చన , మంగళ హారతి , చందనం పూసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా పాల్గొన్న భక్తులకు దయానంద్ శర్మ తీర్థ ప్రసాదం వితరణ చేశారు. వైశాఖ పౌర్ణమి సందర్భంగా గ్రామస్తులు బండారి బాల్ రెడ్డి, లింగాపురం సత్యం, ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఎలక్ట్రికల్ వస్తువులు దగ్ధం

**తెలంగాణ ప్రభ, (ఎల్లారెడ్డిపేట) :** ఎల్లారెడ్డిపేటలోని పెద్దబడి ఏరియాలో షార్ట్ సర్క్యూట్ అయ్యింది. దీంతో పెద్ద ఎత్తున్న టీవీలు, ఫ్యాన్లు, కూలర్లు, ఫ్రిజ్‌లు దగ్ధమయ్యాయి. ఈ క్రమంలో సుమారు రూ.6లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్టు బాధితులు వాపోయారు. కరెంట్ తీగలను అల్లుకున్న చెట్ల కారణంగానే ఈ ఘటన జరిగిందని ఆరోపించారు. గతంలో కూడా ఇలాగే వస్తులు దగ్ధమయ్యాయని ఆరోపించారు. కరెంట్ తీగలను అల్లుకున్న చెట్లను తొలగించి విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని కోరినా సెస్ అధికారులను పట్టించుకోవడం లేదని బాధితులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కరెంట్ వైర్లను సరి చేయాలని ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు ఒగ్గు బాలరాజుయాదవ్ కోరారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి

## ఎస్పీ అఖిల్ మహాజన్

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన దోస్తీ మీట్ – 2024 కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరై క్రీడలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉంటుందని, చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, అదే ఉద్దేశ్యంతో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా జిల్లాలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు,మాధకద్రవ్యాల వలన కలుగు అనార్ధలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్ – 2024 లో భాగంగా ఈక్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడల్లో మండల స్థాయిలో గెలుపొందిన జట్లు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటాయన్నారు. యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, అదే స్ఫూర్తి ని నిజ జీవితంలో అలవర్చుకుంటు ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా, ఆరోగ్యంగా దృడంగా ఉండడంతో పాటు మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని అన్నారు. నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకోగలమనే దానికి ఉదాహరణ క్రీడలని అన్నారు. క్రీడ ఓటమి చెందిన వారు తమ లోపాలను సవరించుకొని ముందుకు వెళ్లడం అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ సదన్ కుమార్, ఎస్.ఐ సుధాకర్, పోలీసు సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు ఉన్నారు.



# కూలీల నుంచి రూ.200వసూలు


**బలవంతంగా వసూలు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ఎఫ్ఏపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలి కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాములు డిమాండ్**

**తెలంగాణ ప్రభ, (ఎల్లారెడ్డిపేట) :** మండల కేంద్రంలోని గిద్ద చెరువు కట్ట మైసమ్మ పండుగ పేరుతో ఒక్కొక్క ఉపాధి కూలీల వద్ద 200 రూపాయల చొప్పున వసూలు చేస్తున్న ఎల్లారెడ్డిపేట ఫీల్డ్ అసిస్టెంట్ పై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు రాములు తెలిపారు. గిద్ద చెరువులో మట్టి పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీల అందరి వద్ద గిద్ద చెరువు కట్ట మైసమ్మకు పండుగ చేయడానికి ఖర్చులకోసం ఒక్కొక్క ఉపాధి హామీ కూలి 200 రూపాయల చొప్పున ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్ కోనేటి నరేష్ బలవంతంగా వసూలు చేశాడని అతనిపై విచారణ విచారణ జరిపి సస్పెండ్ చేయాలని రాములు ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ అధికారి సత్తయ్యకు గురువారం ఫిర్యాదు చేశారు. గిద్ద చెరువు శిఖం భూమిలో ఉపాధి కూలీలచే తీస్తున్న మట్టిని రైతుల పోలాలకు ఇవ్వవలసింది పోయి బయట ఫీల్డ్ అసిస్టెంట్ అమ్ముకుంటున్నట్లు ఆయన ఆరోపించారు.

విచారణ జరిపి అది నిజమైతే ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సత్తయ్య రాములకు హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. ఉపాధి హామీ కూలీలందరూ కలిసి ప్రతి ఏటా మైసమ్మ పండగ చేసుకుంటారు.

**పండగ కోసం డబ్బులు జమ**

గిద్ద చెరువు లో పనిచేసే ఉపాధి హామీ కూలీలందరూ కలిసి ప్రతి ఏటా గిద్ద చెరువు కట్ట మైసమ్మ పండుగ జరుపుకుంటారని ఫీల్డ్ అసిస్టెంట్ కొనేటి నరేష్ తెలిపారు. పండగ నిర్వహణ ఖర్చులకోసం మనిషికి కొంత ఖర్చులకోసం డబ్బులు జమ చేసుకుంటారు తప్ప అందులో బలవంతం ఏమీ లేదని తన ప్రమేయం ఏమీ లేదన్నారు. మైసమ్మ పండుగ నిర్వహణ ఖర్చుల కోసం తాను బలవంతంగా ఉపాధి హామీ కూలీల వద్ద రూ.200 చొప్పున వసూలు చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రపు రాములు చేసిన ఆరోపణలు నిజం లేదని ఆయన తీవ్రంగా ఖండించారు.



# రత్నమ్మ కాశీవిశ్వేశ్వర ఆలయం..

# రాచర్ల బొప్పాపూర్



**12వశతాబ్దం-కదంబచాళుక్యుల శైలి. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కదంబ చాళుక్యుల శైలిలో తొలి ఆలయం. 'తెలంగాణ ప్రభ' ప్రత్యేకం..**





విభిన్న సాంస్కృతిక ఆనవాళ్లు రాజన్న సిరిసిల్ల జిల్లాలో వెలుగు చూస్తున్నాయి. మనం ఇప్పుడు ఓ అరుదైన ఆలయం గురించి తెలుసుకోబోతున్నాం. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో రాచర్ల బొప్పాపూర్ పొలాల్లో ఆలయం ఉంటుంది. సుమారు 12వ శతాబ్దంలో ఈ ప్రాంతం నుంచి కాకతీయ రాజు ప్రతాప రుద్రుని సమకాలికుడు సామంత రాజు సింగమ రాజు పాలనలో ఉన్నట్లు అనేక చారిత్రక ఆధారాలు ఉన్నాయి. సింగమ రాజు, బొప్పా రాజులు ఒక పరగణ సుమారు 40 గ్రామాలు వారి ఆధీనంలో ఉన్నట్లు కొన్ని చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి.ఈ ప్రాంతంలోని గ్రామ నామాలు రాచర్లతో ప్రారంభమై ఉంటాయి. రాచర్ల బొప్పాపూర్, రాచర్ల గొల్లపల్లి, రాచర్ల సింగారం ఇలా మొదలవుతాయి. సింగ సముద్రం చెరువు సింగమరాజు తవ్వించినట్లుగా ఈ ప్రాంత ప్రజలు చెబుతుంటారు.సింగమ రాజు హయాంలోనే రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన రత్నమ్మ ఈ ఆలయం నిర్మాణం చేసినట్లు గ్రామస్తులు తెలుపుతున్న సమాచారం. రత్నమ్మ కర్ణాటక రాష్ట్రంలోని కాశీ విశ్వనాదుని దర్శనం కోసం వెళ్లి వస్తూ భక్తురాలుగా ఉండేది. ఆ ప్రేరణతో తను జన్మించిన గడ్డపై మమకారంతో కాశీ విశ్వేశ్వర ఆలయాన్ని నిర్మించినట్లు తెలుస్తోంది.



కదంబ చాళుక్యుల శైలిలో నిర్మాణమైన ఈ ఆలయం ఈ ప్రాంతానికి ప్రత్యేకమనే చెప్పాలి. సుమారు 12వ శతాబ్దంలో ఆలయ నిర్మాణం జరిగిన ఇప్పటికీ చెక్కు చెదరకపోవడం చూస్తే ఆశ్చర్యమనిపిస్తుంది.

### అర్చకరూపక లింగం ఆలయానికి ప్రత్యేకత

ఆలయ ప్రాంగణంలో అరుదైన శిల్పం ఒకటి కనిపించింది. శైవ సాధువులు ఏర్పాటు చేసిన ప్రత్యేక అర్చరూపక లింగం, నంది  చెక్కబడి ఉన్నాయి. మిగిలిన దిక్కుల్లో కొన్ని పేర్లు చెక్కబడి కనిపించాయి. ఈ ప్రాంతంలో కనిపించిన అరుదైన అర్చక రూపక లింగనంగా తెలుస్తోంది. ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన దీపస్తంభం కనిపిస్తోంది.

ఆలయ గోపురం పై అపురూపమైన అరుదైన శిల్పకళా గురుతులు కనిపిస్తాయి. గోపురం నాలుగు వైపులా నాలుగు ముఖ్యమైన శిల్పాలు ప్రత్యేకంగా ఆలయ కనిపిస్తాయి.ముఖ ద్వారం వైపు షణ్ముఖ కుమారస్వామి, మరోవైపు వినాయకుడు, ఇంకోవైపు భైరవుడు, మరోదిక్కు వీరభద్రుని ప్రతిమలు చెక్కారు.కదంబ చాళుక్యుల కళారీతిలో జరిగిన ఆలయ నిర్మాణం ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. ఆలయం చిన్నదైనా ఎన్నో చారిత్రక అంశాలను నేటి తరానికి అందిస్తున్నది. తరాలు గడిచిపోయిన నేటికీ చెక్కుచెదరకుండా నిలబడ్డది రత్నమ్మ కాశి విశ్వేశ్వర ఆలయం .ఎన్నో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని ఈ తరానికి అందిస్తున్నది..

(కథనం కోసం సహకారం అందించిన జర్నలిస్ట్ మిత్రులు విజయబాబుకు, చారిత్రక సమాచారం కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ హరగోపాల్ సార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు.)



వ్యాసకర్త
అల్లే రమేష్
సీనియర్ జర్నలిస్ట్

# బంగినపల్లి ఆరోగ్య ప్రదాయిని



తెలంగాణ ప్రభ, (కోరుట్ల) : ఏ సీజన్లో లభించే పండ్లు ఆ సీజన్లో అధికంగా తినడం ద్వారా అనేక రకాలైన పోషకాలు లభించడంతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయని కోరుట్ల పట్టణంలో శ్రీ సాయి న్యూ లైఫ్ హాస్పిటల్ వైద్యులు రమేష్ సూచిస్తున్నారు.  ముఖ్యంగా వేసవిలో లభించే మామిడిపళ్ళలో రారాజు బంగినపల్లి మామిడి పళ్ళు మరికొద్ది రోజులే అందుబాటులో ఉండనున్నాయి. మామిడిపళ్ళలో కేసరి హిమాయత్ దశేరి చెక్కరి గోటి ఇలా అనేక పళ్ళు అందుబాటులో ఉన్నప్పటికీ బంగినపల్లి మామిడిపండుకు సరిసాటి మరి ఉండదనే విషయం అందరికి తెలిసిందే. ఈ మామిడి పళ్ళు తినడం ద్వారా ఎన్నో రకాల పోషకాలు అందుతాయని ఏ సీజన్లో లభించే పళ్ళు ఆయా సీజన్లలో విరివిగా తినాలని వైద్యులు సూచిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో లభించే మామిడి పండ్లు జగిత్యాల, కోరుట్ల ప్రాంతానికి చెందిన మామిడి పళ్ళు అతి మధురంగా ఉంటాయనడంలో సందేహం లేదు. చాలావరకు కొన్ని వేల ఎకరాలను ఈ ప్రాంతం నుండి ఇతర రాష్ట్రాలకు దిగుమతి చేసుకోవడం ఈ బంగినపల్లి మామిడి పండుకు ఉన్న ప్రాధాన్యత స్పష్టంగా కనబడుతుంది.